
మార్నింగ్ కాఫీ
జగన్నాథశర్మ జోకులు

# మార్నింగ్ కాఫీ



ఎ. ఎన్. జగన్నాథశర్మ


**వైష్ణవి ప్రచురణలు**

పటమట సెంటర్, విజయవాడ-520010

# MORNING COFFEE

*A.N.Jagannadhasarma*

---

**మార్నింగ్ కాఫీ**

**ఎ.ఎన్.జగన్నాథశర్మ**

© రచయిత

ప్రథమ ముద్రణ:
**జనవరి 2016**

కవర్ : **పినిశెట్టి**

లే అవుట్ డిజైన్: **కె. రామకృష్ణ**

ప్రచురణ:
**వైష్ణవి ప్రచురణలు**
డోర్.నెం. 67-3-4, కొడాలివారి వీధి,
పటమట సెంటర్, విజయవాడ-520010
మొబైల్: **92913 55345, 8019461801**

ప్రతులకు:
**సాయి వెంకటరమణ బుక్ డిస్ట్రిబ్యూటర్స్**
హైదరాబాద్, మొబైల్: **9676799500**

**విశాలాంధ్ర బుక్‌హౌస్ బ్రాంచీలు**
**నవచేతన బుక్‌హౌస్ బ్రాంచీలు**
హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, అనంతపురం, కడప
గుంటూరు, తిరుపతి, ఒంగోలు, హనుమకొండ, కాకినాడ, కరీంనగర్, శ్రీకాకుళం

ముద్రణ: **రెయిన్‌బో ప్రింట్‌ప్యాక్,** హైదరాబాద్
మొబైల్: **92462 71620**

వెల: **రూ. 50/-**

# అంకితం



నిండుగా నవ్వే
మా ఎం.డి. శ్రీ **వేమూరి రాధాకృష్ణ** గారికి
ఈ మార్నింగ్ కాఫీ

## కృతజ్ఞతలు

అడిగిన వెంటనే అనుమతిని ఇచ్చి
తన కార్టూన్లు ప్రచురించుకోమన్న
**'బాచి'**కి బహు కృతజ్ఞతలు

మా సరికొత్త ప్రచురణలు

## జగన్నాథశర్మ గారి రచనలు

1. వస్తుగుణదీపిక

2. మంచిమాట

3. సంఖ్యాశాస్త్రం

మీ దగ్గర ఉన్నాయా?

లేకపోతే వెంటనే కొని చదవండి

# పరుగు

**మ**న్మథరావు నూరు కిలోలకి పైబడే బరువు ఉన్నాడు. అది తగ్గించుకునేందుకు 'బరువు తగ్గించే కంపెనీ'కి ఫోన్ చేశాడు. అయిదు రోజుల్లో రెండు కిలోలు తగ్గిస్తాం, ఫీజు రూ. 3000 అంటే ఒప్పుకున్నాడు. మర్నాడు పొద్దునే తలుపు కొడితే తీసి చూశాడు. మెరుపులాంటి అందమైన యువతి, పంథొమ్మిది ఏళ్ళు ఉంటాయేమో! బరువు తగ్గించే కంపెనీ నుంచి వచ్చానంది. తెల్లని రన్నింగ్ షూస్ వేసుకుని ఉంది. చేతిలోని స్లిప్ అందించి చదువు కోమంది. చదివాడు మన్మథరావు. 'పరిగెత్తి నన్ను అందుకుంటే నేను నీ సొంతం' అని రాసి ఉంది అందులో. ఇంకేం అనుకున్నాడు. ఆ పిల్ల వెనుక పరుగుదీశాడు. అందుకోలేకపోయాడు. అయిదు రోజులూ అలాగే జరిగింది. అయిదు రోజుల అనంతరం బరువు చూసుకుంటే రెండు కిలోలు తగ్గాడు. బాగుందనుకున్నాడు.

బరువు తగ్గాలనుకుని మళ్ళీ అదే కంపెనీకి ఫోన్ చేశాడు. ఈసారి అయిదు రోజుల్లో మూడు కిలోలు తగ్గిస్తాం. ఫీజు రూ.5000 అన్నారు. ఒప్పుకున్నాడు మన్మథరావు. మర్నాడు పొద్దున్నే తలుపుకొడితే తీసి చూశాడు. ముప్ఫయి యేళ్ళుంటాయేమో! మంచి అందమైన స్త్రీ ఎదురుగా నిల్చుని కనిపించింది. బ్లాక్ షూస్ వేసుకుని ఉంది. బరువు తగ్గించే కంపెనీ నుంచి వచ్చానంటూ చేతిలోని స్లిప్ అందించింది. చదివాడు మన్మథరావు. 'నన్నయినా పరిగెత్తి అందుకో! నేను నీ సొంతం అవుతాను.' అని రాసి ఉంది అందులో.

పరుగుదీశాడు మన్మథరావు. ఆమె కూడా అందలేదు. అయిదు రోజులూ ప్రయత్నించి విఫలమయ్యాడు. అయితే అయిదు రోజులూ పూర్తి అయ్యేనాటికి కంపెనీ వారు చెప్పినట్టుగానే మూడు కిలోలు తగ్గాడు.

ఇంకా బరువు తగ్గాలనుకున్నాడు మన్మథరావు. మళ్ళీ వాళ్ళకి ఫోన్ చేశాడు. అంతవసరమా? తగ్గిన బరువు చాలదా? అడిగారు. చాలదన్నాడు మన్మథరావు. అదే అయిదురోజుల ప్రోగ్రాం. ఫీజు రూ. 5,000 అన్నారు. రోజుకి కిలో చొప్పున అయిదు కిలోలు తగ్గుతారన్నారు. ఒప్పుకున్నాడు మన్మథరావు. మర్నాడు తలుపుకొడితే తీసి చూశాడు. కండలు తిరిగిన గండర గండడు. అంతెత్తు మనిషి, పింక్ కలర్ షూస్ వేసుకుని, కింది పెదవి పంట కొరుకుతూ, కోరిగ్గా చూస్తూ కనిపించాడు. చేతిలోని స్లిప్ అందించాడు. చదివాడు మన్మథరావు. 'పరిగెత్తు! అందావనుకో, నువ్వు నా సొంతం.' అని రాసి ఉంది. అంతే! గుండెలు బేజారయి పరుగందుకున్నాడు మన్మథరావు.



# మాట తప్పను!

పిసినారి సుబ్బారావు ఆఖరిఘడియల్లో ఉన్నాడు. ఇక ఎంతోసేపు బతకడు. డాక్టర్లు కూడా అదే మాట చెప్పారు. బాధపడుతున్న భార్యను చూశాడతను. దగ్గరగా పిలిచాడు. అడిగాడిలా.

"నాకు నువ్వ ఓ సాయం చెయ్యాలి."

"చెప్పండి."

"నేను సంపాదించిన సొమ్మంతా నాకే చెందాలి. చెందాలంటే నువ్వ ఏం చెయ్యాలో తెలుసా?"

"ఏం చెయ్యాలి?"

"నా స్థిరచరాస్తులన్నీ అమ్మి ఆ వచ్చిన డబ్బంతా నాతో పాటు పాతి పెట్టేయ్. నేను ఆ డబ్బుని పైలోకంలో ఖర్చు చేసుకుంటాను."

"అలాగే! మీ ఇష్టప్రకారమే చేస్తాను." అన్నది భార్య. ఆ మాటతో ధైర్యంగా చనిపోయాడు సుబ్బారావు. రెండు రోజులు తర్వాత కర్మకాండ చేయించిందామె. శ్మశానంలో సుబ్బారావును పాతిపెడుతున్నారు. 'ఆగండి' అంది సుబ్బారావు భార్య. ఆగారు. పరుగున వచ్చిందక్కడకి. చేతిలోని కవర్‌ని శవం పక్కన ఉంచిందామె.

"ఇక కానివ్వండి." అంది. వెనక్కి తప్పుకుంది.

"ఆ కవరేంటే?" సుబ్బారావు భార్యను అడిగింది ఆమె స్నేహితురాలు.

"అదంతా ఆయన సంపాదించిన ఆస్తి. పోతూ పోతూ నేను సంపాదించిన సొమ్మంతా నాకే చెందాలి, నాకిచ్చేయ్ అన్నారు. సొమ్మంతా నాతో పాటు పాతిపెట్టేయ్ అన్నారు. అలాగే అన్నాను, ఇప్పుడు ఆ పనే చేశాను."

"నీకేవన్నా పిచ్చిపట్టిందా?" కసిరింది స్నేహితురాలు.

"నువ్వు ఏమన్నా సరే, ఇచ్చిన మాట తప్పకూడదనుకున్నాను, తప్పలేదు. ఆయన చెప్పినట్టుగానే ఈ రెండు రోజుల్లో స్థిర చరాస్తులన్నీ అమ్మేశాను. వచ్చిన సొమ్మంతా నా అకౌంట్‌లో వేసుకున్నాను. ఇప్పుడు ఆ సొమ్ముకి చెక్కురాసి, పాతిపెట్టేశాను. మనసంతా హాయిగా ఉంది."

సుబ్బారావు భార్య మాటలకి స్నేహితురాలు అవాక్కయింది.



# చిఛీ!!

**సుం**దరికీ సుబ్బారావుకీ పెళ్ళయి నలభై ఏళ్ళయింది. నలభయ్యవ పెళ్ళిరోజుని హాయిహాయిగా ఆనందంగా జరుపుకోవాలనుకున్నారిద్దరూ. రూంను బుక్ చేసుకునేందుకు హోటల్‌కి వచ్చారు. రిసెప్షన్‌లో సుబ్బారావు మాట్లాడుతూంటే, సుందరి దూరంగా నిల్చుని ఉంది. రూం బుక్కయింది. కీస్ తీసుకుని వస్తుంటే సుబ్బారావుని ఓ అందమయిన అమ్మాయి పలకరించింది.

"నా పేరు దివ్య." అని నవ్వి వెళ్ళిపోయింది. వెళ్ళిపోతున్న ఆ అమ్మాయినే చూస్తూ వచ్చిన సుబ్బారావుని అడిగింది సుందరి.

"ఎవరా అమ్మాయి?"

"నా లెక్కప్రకారం ఆ అమ్మాయి వేశ్య అయి ఉంటుంది."

"ఛఛ! నేను నమ్మను."

"నా ఆలోచన తప్పుకాదు. మనం రూంలోకి వెళ్ళిన తర్వాత నువ్వు బాత్‌రూంలో దాంకో! నేను ఆ అమ్మాయిని పిలిచి మాట్లాడతాను, నువ్వే చూద్దూగాని." అన్నాడు సుబ్బారావు. సరేనంది సుందరి. రూంలోకి చేరిన తర్వాత రిసెప్షన్‌కి ఫోన్ చేసి, దివ్యను పంపమన్నాడు సుబ్బారావు. క్షణాల్లో వచ్చింది దివ్య.

"మీరు పిలుస్తారని నాకు తెలుసు." అంది నవ్వుతూ.

"ఎంత తీసుకుంటావు?" అడిగాడు సుబ్బారావు.

"థౌజెండ్ రుపీస్."

"చాలా ఎక్కువ. హండ్రడ్ ఇస్తాను. ఇష్టమేనా."

"ఎప్పటి మాటలివి, వంద రూపాయలకి కిలో కూరగాయలు కూడా రావట్లేదు. ఇంత అందగత్తెని, నేనొస్తానా? గొప్పబేరం, చాల్లే." అని చీదరించుకుని వెళ్ళిపోయింది దివ్య. ఆమె అటు వెళ్ళిపోవడం ఏమిటి, బాత్‌రూంలో దాగున్న సుందరి ఇటు వచ్చింది.

"మీరు చెప్పింది నిజమే! ఆమె పక్కా వేశ్యే." అంది.

"నేను చెప్పలే" కాలరెగరేశాడు సుబ్బారావు. కాస్సేపటికి ఇద్దరూ రెస్టారెంటులో భోజనానికి వచ్చారు. ఫుడ్ ఆర్డర్ చేసి, కూర్చున్నారు. అంతలో అక్కడికి దివ్య వచ్చింది. సుబ్బారావుతో ఉన్న సుందరిని చూసింది. నవ్వుకుంది. సుబ్బారావు దగ్గరగా వచ్చింది. సుందరిని ఉద్దేశించి సుబ్బారావుతో ఇలా అంది.

"వంద రూపాయలకి ఇలాటివాళ్ళే దొరుకుతారు. ఛీ."



# ఈ-మెయిల్

వసుమతి-వెంకట్రావులకి పెళ్ళి అయి ఇరవై ఏళ్ళయ్యింది. పెళ్ళయి ఇరవై ఏళ్ళయిన సందర్భంగా పెళ్ళయిన కొత్తలో బెంగుళూర్‌లో ఏ హోటల్‌లో అయితే తామిద్దరూ హనీమూన్ గడిపారో అదే హోటల్లో మళ్ళీ ఆనందంగా ఓ రెండు రోజులు గడుపుదామనుకున్నారు. ఆఫీసు పని మీద ఢిల్లీ వెళ్ళిన వెంకట్రావు, ఫలానా రోజున బెంగుళూర్ వస్తున్నానని, వసుమతిని కూడా అదే రోజుకి బెంగుళూర్ చేరుకోమని చెప్పాడు. అలాగే అన్నదామె. అయితే అనుకున్న రోజుకన్నా ముందు రోజే బెంగుళూర్ చేరుకున్నాడు వెంకట్రావు. హోటల్‌లో దిగాడు. దిగి, భార్యకి ఈ-మెయిల్ ఇచ్చాడు. మెయిల్ అడ్రసులో పొరపాటున ఒక అక్షరం తప్పు కొట్టాడు. దాంతో ఆ మెయిల్ విశాఖపట్నంలోని వసుమతికి చేరింది.

విశాఖపట్నంలోని వసుమతి భర్త హార్టెటాక్‌తో పొద్దునే చనిపోయాడు. ఊహించని సంఘటనది. కాఫీ తాగుతూ, పేపర్ చదువుతూ ఎంచక్కా పోయాడతను. భర్తని దహనం చేసి అప్పుడే పిల్లలతో పాటుగా ఇంటికి చేరుకుందామె. బంధు మిత్రులు తనని ఓదారుస్తూ మెయిల్స్ ఇచ్చి ఉంటారు, చదువుదామనుకుంది. కంప్యూటర్ ఆన్ చేసి, మెయిల్ ఓపెన్ చేసి చూసింది. మొదటి మెసేజ్ చదివి పెద్దగా కేకపెట్టి స్పృహ తప్పిందామె. పిల్లలు పరిగెత్తుకుని వచ్చారు. స్పృహ లేకుండా పడి ఉన్న తల్లిని చూశారు.

ఆందోళన చెందారు. అలాగే కంప్యూటర్ స్క్రీన్ మీద ఉన్న మెసేజ్‌ని చదివి షాకయ్యారు.

టు
ప్రియాతి ప్రియమైన భార్యకి,
సబ్జెక్ట్: క్షేమంగా చేరుకున్నాను
తేదీ: 8.1.2014

నాకు తెలుసు, నువ్వు ఆశ్చర్యపోతావని. ఇప్పుడు ఇక్కడ కూడా కంప్యూటర్లు అందుబాటులో ఉన్నాయి. హాయిగా మెసేజ్‌లు ఇచ్చి పుచ్చుకోవచ్చు. పొద్దునే నేనిక్కడకి చేరుకున్నాను. క్షేమంగానే చేరుకున్నాను. నువ్వు రేపు బయల్దేరుతున్నావు కదా, వచ్చేందుకు అంతా రెడీ చేసుకుని ఉంటావనుకుంటున్నాను. నువ్వు తొందరగా రావాలని కోరుకుంటూ, నీ కోసం వళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురు చూస్తున్నాను.

**పి.ఎస్.** ఇక్కడెంత హాయిగా ఉందో! నువ్వు వచ్చాక ఆ హాయి రెట్టింపు అవుతుందని ఆశిస్తున్నాను.



# దేవుడే రక్షిస్తాడు

చిన్నప్పటి నుంచీ రామదాసుకి దైవభక్తి ఎక్కువ. తను బాగా చదివాడన్నా, వృద్ధిలోకి వచ్చాడన్నా, సమాజంలో గౌరవప్రతిష్ఠలు సంపాదించాడన్నా అదంతా దైవకృపగానే భావించాడతను.

నదికి దగ్గరగా మూడంతస్తుల భవంతిని కట్టుకున్నాడు రామదాసు. అందులో హాయిగా ఉంటున్నాడు. రోజులెప్పుడూ ఒకేలా ఉండవు కదా, తుపాను వచ్చిందో రోజు. ఎడతెరిపి లేకుండా వర్షం కురవసాగింది. ఆ వర్షాన్ని చూస్తూ మొదటి అంతస్తు బాల్కనీలో నిల్చున్నాడు రామదాసు. ఇంతలో దగ్గరగా ఉన్న నది పొంగి పొర్లింది. ఇంటిని ముంచెత్తింది. నీరు మొదటి అంతస్తుదాకా వచ్చింది. అంతలో అటుగా రక్షణనావ వచ్చింది. రండి, నావ ఎక్కండి. ఇక్కడ ఉండడం ప్రమాదం అంటూ రామదాసుని పిలిచాడు నావికుడు. రానన్నాడు రామదాసు. తనని ఆ దేవుడే కాపాడతాడన్నాడు. నావ వెళ్ళిపోయింది. నీరు ముంచెత్తుతోంది. మొదటి అంతస్తు మునిగిపోయింది. రెండో అంతస్తుకి చేరుకుని నిల్చున్నాడు రామదాసు. అప్పుడు మళ్ళీ అటుగా నావ వచ్చింది. రండి, నా మాట వినండి, లేకపోతే ప్రమాదం అన్నాడు నావికుడు. రామదాసుని రమ్మని పదేపదే బతిమలాడాడు. వినలేదు రామదాసు. రానన్నాడు. తనని ఆ దేవుడే కాపాడతాడన్నాడు. నావ వెళ్ళిపోయింది. వర్షం కురుస్తూనే ఉంది. వరద ముంచెత్తుతూనే ఉంది. రెండో అంతస్తు మునిగిపోయింది. మూడో అంతస్తుకి చేరుకున్నాడు రామదాసు. నిల్చున్నాడక్కడ. అప్పుడు కూడా నావ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Morning+Coffee**

* * *